**Eenadu**

# అక్టోబరు 5 నుంచి కాకినాడలో ఆర్మీ నియామక ర్యాలీ

ఈనాడు, అమరావతి: కాకినాడలో అక్టోబరు 5 నుంచి 15 వరకూ ఆర్మీ నియామక ర్యాలీ నిర్వహించనున్నట్లు విశాఖపట్నం ఆర్మీ నియామక కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సోల్జర్ టెక్నికల్, నర్సింగ్ అసిస్టెంట్, సోల్జర్ జనరల్ డ్యూటీ, సోల్జర్ ట్రేడ్స్‌మెన్, క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్ విభాగాల్లో నియామకాల కోసం ఈ ర్యాలీ నిర్వహించనున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయగోదావరి, కృష్ణా జిల్లాలు, యానాం ప్రాంతానికి చెందిన అభ్యర్థులు ఈ ర్యాలీలో పాల్గొనేందుకు అర్హులు.